# బ్రిక్స్ ఎన్ ఎస్ ఏ'ల సమావేశం సందర్భంగా చైనా విదేశాంగ మంత్రితో జాతీయ భద్రతా సలహాదారు భేటీ

జూలై 25, 2023

జాతీయ భద్రతా సలహాదారు శ్రీ అజిత్ దోవల్, కెసి 2023 జూలై 24 న జోహన్నెస్బర్గ్లో బ్రిక్స్ ఎన్ ఎస్ ఏ'ల సమావేశం సందర్భంగా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సిపిసి) పొలిటికల్ బ్యూరో సభ్యుడు మరియు సిపిసి విదేశీ వ్యవహారాల కమిషన్ కార్యాలయం డైరెక్టర్ గౌరవనీయులైన వాంగ్ యిని కలిశారు.

2020 నుంచి భారత్-చైనా సరిహద్దులోని పశ్చిమ సెక్టార్లోని LAC వెంబడి నెలకొన్న పరిస్థితులు వ్యూహాత్మక నమ్మకాన్ని, సంబంధాల ప్రజా, రాజకీయ పునాదిని దెబ్బతీశాయని సమావేశంలో NSA తెలియజేసారు. ద్వైపాక్షిక సంబంధాల్లో సాధారణ స్థితికి అడ్డంకులను తొలగించడానికి, పరిస్థితిని పూర్తిగా పరిష్కరించడానికి మరియు సరిహద్దు ప్రాంతాల్లో శాంతి మరియు ప్రశాంతతను పునరుద్ధరించడానికి నిరంతర ప్రయత్నాల ప్రాముఖ్యతను NSA నొక్కి చెప్పారు. భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలు రెండు దేశాలకే కాకుండా ఈ ప్రాంతానికి, ప్రపంచానికి కూడా ముఖ్యమైనవని ఇరు పక్షాలు అంగీకరించాయి.

**జోహన్నెస్బర్గ్**
**24 జూలై 2023**